# సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా పర్యటనను విజయవంతం చేయాలి

## టిపిసిసి గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్



**వరంగల్ ప్రతినిధి,నవంబర్16(తరంగాలు):** ఈ నెల 19న సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని టిపిసిసి గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కోరారు.కాళోజీ కళాక్షేత్రం ప్రారంభోత్సవంతో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన లు ప్రారంభోత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం చేసే దిశగా పార్టీ క్యాడర్ సమన్వయంతో పని చేసి బహిరంగ సభకు పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి కాంగ్రెస్ పార్టీ సత్తా చాటి సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని వెంకట రమేష్ గౌడ్ పార్టీ శ్రేణులను కోరారు.

# సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**వర్ధన్నపేట ప్రతినిధి,నవంబర్ 16(తరంగాలు):**ఈ నెల 19న సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కోరారు.కాళోజీ కళాక్షేత్రం ప్రారంభోత్సవంతో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలతో పాటు ప్రజా పాలన విజయోత్సవ సభ మరియు ఇందిరాగాంధీ 107వ జయంతి సందర్భంగా లక్ష మంది మహిళలతో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నట్లు ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. కావున సీఎం రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం చేసే దిశగా వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,పార్టీ క్యాడర్ సమన్వయంతో పని చేసి బహిరంగ సభకు పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి కాంగ్రెస్ పార్టీ సత్తా చాటి సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు పిలుపునిచ్చారు

# వృద్ధురాలి మెడలోని పుస్తెలతాడు అపహరణ



**నర్సంపేటఆర్సి,నవంబర్16(తరంగాలు):** వృద్ధురాలి మెడలో నుంచి పుస్తెలతాడు అపహరించిన సంఘటన దుగ్గొండి మండలం చలపర్తి గ్రామ శివారులో చోటు చేసుకుంది.దుగ్గొండి సీఐ సాయి రమణ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన పాలడుగుల మల్లమ్మ (70) శుక్రవారం సాయంత్రం నర్సంపేటకు వెళ్లి పనులు ముగించుకొని లక్నెపల్లి లో దిగి స్వగ్రామమైన తిమ్మంపేటకు వెళ్లేందుకు బస్సు సౌకర్యం లేక నడుచుకుంటూ వెళ్తుంది. ఈ క్రమంలో చలపర్తి గ్రామం ఎస్సీ కాలనీ శివారులో గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు బైక్ పై వచ్చి మల్లమ్మ మెడలో ఉన్న రెండున్నర తులాల పుస్తెల తాడును అపహరించుకుపోయారు.ఈ క్రమంలో ఆమె మెడకు చిన్న గాయమైంది.వెంటనే మల్లమ్మ కేకలు వేయడంతో అటు వెళుతున్న వారు దొంగలను వెంబడించగా ఫలితం లేకుండా పోయింది.బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సాయి రమణ తెలిపారు

# మహిళల సాధికారతే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

### సమీక్ష సమావేశంలో ఎంపీ డా.కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి












**హనుమకొండ,16నవంబర్,తరంగాలు:**మహిళల సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపడుతుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.ఈ నెల 19 వ తేదిన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా పర్యటన నేపథ్యంలో నయింనగర్ లోని ఫుడ్ అండ్ ఫైర్ సెమినార్ హాల్లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్ష సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య,మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి,మంత్రులు,ఎంపీలు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ,జిల్లా పార్టీ అధ్యక్షులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్యగారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 19న కాలోజీ కళాక్షేత్రం ప్రారంభించడంతోపాటు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారని వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తి కావస్తున్న నేపథ్యంలో ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా ముఖ్యంగా మహిళ స్వయం సహాయక బృందాలు జిల్లా సమైక్య సభ్యులు గ్రామ సమైక్య సభ్యులకు వివిధ శాఖల వారీగా ఈ సందర్భంగా ఆస్తులను పంపిణీ చేస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రికి ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు.ఎన్నో ఏళ్ల కలగా మిగిలిన వరంగల్ జిల్లా అభివృద్ధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషితో సాకారం
కానందుని స్పష్టం చేసారు.19న వరంగల్ లో జరగనున్న ముఖ్యమంత్రి పర్యటన,ప్రజా పాలన విజయోత్సవ సభకు పెద్ద ఎత్తున ప్రజల తరలివచ్చి దిగ్విజయం చేయాలని ఎంపీ పిలుపునిచ్చారు